ప్రజాజ్యోతి
సోమవారం । 29 । ఏప్రిల్ । 2024
ఖమ్మం

# పార్టీ నిర్ణయం మేరకే పని చేస్తాం..

## మండేపూడి శ్రీనివాసరావు

కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:

మే నెల 13వ తారీఖున జరగబోవు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం ఆదివారం సింగరేణి గ్రామంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మండలాధ్యక్షుడు మండేపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలంగాణ పార్లమెంటు ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ ప్రత్యక్షంగా బరిలో లేకపోవడంతో రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు పనిచేస్తామన్నారు. దీనికి సంబంధించి మండలంలోని గ్రామ శాఖల బాధ్యులు, ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర పార్టీ ఎవరికి మద్దతు ఇవ్వాలని అంశంపై చర్చిస్తుందని దానికి అనుగుణంగా మండల స్థాయిలో పనిచేసే తెలుగుదేశం బలాన్ని చాటి చెబుతామన్నారు. రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకొని పక్షంలో మరొకసారి



మిగతా 2లో

# నేను పుట్టిన జిల్లాకు సేవచేసే భాగ్యాన్ని ఇవ్వండి

## -కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి
## -గొల్లగూడెం ఈద్గా గ్రౌండ్‌లో వాకర్లతో ఆత్మీయ ముచ్చట
## -కూరగాయల మార్కెట్‌లో ప్రచారం

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి: నా సొంత ఊరు అయిన ఖమ్మం జిల్లాలో ప్రజా సేవ చేయడమే లక్ష్యమని, అందుకే ఎంపీ గా పోటీ చేశానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచారం చేపట్టారు. తొలుత 14వ డివిజన్ లోని గొల్లగూడెం ఈద్గా మైదానంలో వాకర్లతో కలిసి నడిచారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ముచ్చటించారు. స్థానికంగా కమతం రామకృష్ణ నివాసానికి వెళ్లి..తేనీరు స్వీకరించారు. వ్యాపారం ఎలాసాగుతోంది..అంటూ రాపర్తి నగర్ లోని కూరగాయల మార్కెట్ సందర్శనలో వ్యాపారులను అడిగారు...



మిగతా 2లో

# తాండ్ర వినోద్‌రావు గెలుపు ఖమ్మం జిల్లాకు మలుపు కావాలి

## బీజేపీ ఎంపి అభ్యర్థి తాండ్ర వినీలా

## గోవిందాపురం గ్రామం నుంచి పలువురి బీజేపీలో చేరిక

బోనకల్, ఏప్రిల్ 28,ప్రజాజ్యోతి:

ఆళ్లపాడు బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మందారాజ్యం ఆధ్వర్యంలో ఆదివారం మహిళలతో చాయిపే చర్చ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సతీమణి వినిలా పాల్గొన్నారు. వినీలా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలనలో

మిగతా 3లో



# కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయండి

## ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:

14 ఏళ్లు ఏకధాటిగా తెలంగాణా మహోద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల వాంఛ

మిగతా 3లో



# మండలంలో ఇసుక అక్రమ రవాణా.. మట్టి దందా..

### చెరువు మట్టి అమ్మకాలు .. అనుమతి గోరంత.. తోలకాలు కొండంత
### నల్ల,తెల్ల మట్టి,ఇసుక అక్రమ రవాణాతో గ్రామాలలో హెూరెత్తుతున్న ట్రాక్టర్లు
### దుమ్ము, ధూళితో ప్రజలు సతమతం, పట్టించుకోని అధికారులు..



ముదిగొండ ఊర చెరువులో అక్రమంగా నల్ల మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టరు



తెల్ల మరస ట్రాక్టర్‌తో మట్టి తోలుతున్న దృశ్యం

ముదిగొండ, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి :

మండలంలో ఇసుక అక్రమ రవాణాతోపాటు,చెరువుల మట్టి,తెల్ల మరస దందా జోరుగా కొనసాగుతుంది.ఇసుక, మట్టి అక్రమ రవాణాలతో గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లు హెూరెత్తుతున్నాయి.డ్రైవర్లు ఆడియో రికార్డులను పెట్టుకొని అతి వేగంగా ట్రాక్టర్లను నడుపుతున్నారు,ట్రాక్టర్ల వేగానికి దుమ్ము, ధూళి లేసి ప్రజల నోట్లో,కళ్ళల్లో పడి ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని చెరువులలో ఉన్న నల్ల మట్టిని రైతులు పేరుతో కొందరు పొలాల్లోకి తోలుకునేందుకు నీటిపారుదల శాఖ నుండి అనుమతి తీసుకొని మట్టి మాఫియా, అక్రమదారులు,అక్రమ తోలకాలు చేస్తూ మట్టిని అమ్ముకుంటూ దండుకుంటున్నారు.అనుమతి గోరంత,తొలకాలు కొండంతగా చేస్తూ గ్రామాలలో అక్రమదారులు రెచ్చిపోతూ విచ్చలవిడిగా నల్ల,తెల్ల మట్టిని అక్రమ రవాణా చేస్తూ జోరుగా విక్రయిస్తున్నారు. మండలంలోని కట్టకూరు, ముదిగొండ,సువర్ణాపురం, చిరుమర్రి, పమ్మి మల్లన్నపాలెం,అమ్మపేట,కమలాపురం బాణాపురం గ్రామాలలో ఉన్న చెరువుల్లో జోరుగా చెరువు మట్టితో పాటు,తెల్ల మరసను ట్రాక్టర్లతో అక్రమ రవాణా చేస్తున్నారు.సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా

మిగతా 2లో

# ముగిసిన గురువమ్మ తల్లి జాతర మహోత్సవములు

## చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు



కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గురువమ్మ తల్లి జాతర ఈనెల 23వ తారీకు మంగళవారం నుంచి 28వ తారీకు ఆదివారం వరకు అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం తో ఉత్సవాలు ముగిశాయని ఆలయ చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు రోజులు ఎంతో అత్యంత వైభవంగా జరిగిన జాతర రోజువారి కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమ్మవారికి పసుపు, కుంకుమలు లతో పూజలు, బుధవారం అమ్మవారికి జలబిందెలు, గురువారం అమ్మవారి కళ్యాణం, ఊరేగింపు, శుక్రవారం పూల కప్పెర, శనివారం గ్రామ ప్రభలు, ఆదివారం అమ్మవారికి బోనాల సమర్పణతో జాతర ముగిసింది. ఈ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతర నిర్వహణకు సహకరించిన భక్తులకు, గ్రామస్తులకు, మండల అధికారులకు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంత ఆదాయంపై ప్రత్యేక దృష్టి

## విధుల్లో చేరిన మోహనకృష్ణ, మేనేజర్ నల్లమోతు శేషయ్య

కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న ఆదివారం జరుగు వారాంతపు సంత ఆదాయం అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు మేనేజర్ నల్లమోతు శేషయ్య తెలిపారు. ఆదివారం సంతలో ఇతర సిబ్బందితో కలిసి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవదాయ శాఖ నిర్వహణ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న పగడాల మోహన్ కృష్ణ తిరిగి విధులలో చేరారని పేర్కొన్నారు. సంత ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామ న్నారు. ప్రధానంగా ఆలయ ఆవరణను పరిరక్షించడంలో భాగంగా కాంపౌండును పటిష్టంగా ఉంచేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు. సంతకు పూర్వ వైభవం వచ్చే విధంగా సిబ్బంది అందరి సమన్వయంతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

# నేను పుట్టిన జిల్లాకు సేవచేసే భాగ్యాన్ని ఇవ్వండి

(మొదటి పేజి తరువాయి)

దుకాణానికి తిరిగి హస్తం గుర్తుపై ఓటేసి .. భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంగణంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు షాప్ నకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ అని, ఖమ్మంలో గృహం ఉందని అన్నారు. ఎంపీ గా జిల్లా ప్రజలకు నేరుగా ప్రజా సేవ చేసుకుంటానని తెలిపారు. అంతకుముందు పూలు జల్లుతూ.. కోలాటం నృత్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, రైట్ ఛాయిస్ అధినేత మెండెం కిరణ్, నాయకులు మియా భాయ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, మల్లేపల్లి సర్పంచ్ బండి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, సాయికిరణ్, తోట ప్రసాద్, షరీఫ్, యోగా గురువు బోస్, వడ్డేబోయిన శ్రీనివాసరావు, తాళ్లూరి రాము పాల్గొన్నారు.



# మండలంలో ఇసుక అక్రమ రవాణా .. మట్టి దందా..?

(మొదటి పేజి తరువాయి)

మట్టి మాఫియా దందా యదేచ్ఛగా కొనసాగుతుంది.అధికారులు మామూలుగానే ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాత్రి,పగలు తేడా లేకుండా ఇసుక మాఫియాతోపాటు,మట్టి మాఫియా విచ్చలవిడిగా కొనసాగించడం విశేషం.ఇసుక అక్రమ రవాణాకు అనుమతులు అక్కర్లేదన్నట్టుగా ఇసుక మాఫియా వ్యవహరిస్తుంది.ప్రభుత్వ అధికారులు మాత్రం ఇసుక,మట్టి అక్రమ రవాణాలను నిర్మూలించడంలో ప్రేక్షకపాత్ర వహించడంతో అక్రమార్కులు మరింతగా రెచ్చిపోయి అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు అక్రమాలకు ఊతమిస్తున్నట్లు కనిపిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల స్పందించి మండలంలో జరుగుతున్న ఇసుక రవాణాతోపాటు,చెరువు మట్టి,అక్రమ తోలకాలను అరికట్టి అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు.

# పార్టీ నిర్ణయం మేరకే పని చేస్తాం..

(మొదటి పేజి తరువాయి)

మండల బాధ్యులతో సమావేశం నిర్వహించి అందరి నిర్ణయం మేరకు ఎన్నికలలో పాల్గొంటామన్నారు. తెలుగుదేశం ఓటింగ్, కార్యకర్తలు అలాగే చెక్కుచెదరకుండా ఉన్నారని ఈ విషయం మరొకసారి పార్లమెంట్ ఎన్నికల్లో చాటి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచి రమేష్, దుగ్గినపూడి కొండలరావు, చిన్ని శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, రావూరి నాగేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, గంగరబోయిన శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, బందేలి, పాటి వెంకటేశ్వర్లు, సక్రు, రామకృష్ణ, ముప్పారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీస్ ప్రారంభం

## ప్రారంభించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, వై.విక్రమ్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి

ఖమ్మం, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి

ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీసును ఖమ్మంలోని పాత సిపిఐ బిల్డింగ్ కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు లో శనివారం ప్రారంభించారు. కార్యాలయాన్ని 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ఖమ్మం నగరంలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సంబంధిత విషయాలను తెలియజేస్తూ వారికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా లోని ఇంజనీరింగ్ విద్యార్థుల సౌకర్యం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించే జిల్లా విద్యార్థులు విద్యనభ్యసించే జిల్లా విద్యార్థులు శిఖరాలు అధిరోహించి దేశ విదేశాలలో దేశ విదేశాలలో స్థిరపడాలన్నారు. అందుకోసం ఈ కార్యాలయం వారధిలా ఉపయోగపడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ సౌత్ ఇండియా ఆథరైజ్డ్ అడ్మిషన్ పార్టనర్ శీలం రామకృష్ణారెడ్డి, వెంకీస్ కంప్యూటర్స్ యజమాని వెంకీ నాయుడు, యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 8886661866, 8886861866 నెంబర్కు సంప్రదించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

# ఇల్లందు అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా పగడాల మంజుల



కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి: మే 13న జరగబోవు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గపు ఎన్నికల కోఆర్డినేటర్‌గా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి కి చెందిన పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల నియమితులైనారు. దీనికి సంబందించి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ పెసిడెంట్ బీ.మహేశ్‌కుమార్ గౌడ్ నుండి నియామక పత్రాలు ఆదివారం అందుకున్నారు. ఇల్లందు నియోజవర్గానికి పగడాల మంజులతో పాటు యన్నం శ్రీకాంత్ రెడ్డిలు కోఆర్డినేటర్లుగా వ్యవహరించనున్నారు. ఈసందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ తనపై నమ్మకంతో కోఆర్డినేటర్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌లకు కృతజ్ఞతలుతెలిపారు. ఇల్లందు నియోజవర్గంలో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకవస్తామని ఆమె పేర్కొన్నారు.

# కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయండి

(మొదటి పేజి తరువాయి)

స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహానేత జిల్లాలో చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని బీఆర్ఎ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాటు సుపరిపాలన అందించి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశం మొత్తం మీద అగ్రస్థానంలో నిలిపిన పాలనాదక్షులని అన్నారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పాలకులు నెరవేర్చకపోవడం, తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నందున ప్రజలకు అండగా నిలిచేందుకు గాను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారని వివరించారు.తన యాత్రలో భాగంగా మహనీయులు కేసీఆర్ ఈనెల 29,30 తేదీలలో ఖమ్మం, కొత్తగూడెం,జిల్లాలలో పర్యటిస్తారని ఎంపీ పేర్కొన్నారు.ఈనెల 29వతేదీ వరంగల్ నుంచి బయలుదేరి సాయంత్రం ఖమ్మం చేరుకుంటారని,కాల్వొడ్డు, మయూరి సెంటర్,వైరా రోడ్డు మీదుగా జేడ్పీ చౌరస్తా వరకు బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ రోడ్ షో నిర్వహించి ప్రసంగిస్తారని తెలిపారు.అటు తర్వాత ఖమ్మంలో రాత్రి బస చేసి 30తేదీ సాయంత్రం తల్లాడ, జూలూరుపాడుల మీదుగా కొత్తగూడెం చేరుకుని రోడ్ షో నిర్వహించి,ఆ రాత్రి అక్కడ బస చేసి, తెల్లారి ఇల్లందు మీదుగా మహబూబాబాద్ వెళతారని వివరించారు.పదేళ్ల పాటు రాష్ట్రానికి సుపరిపాలన అందించిన దార్శనికులు కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షోలకు పెద్ద సంఖ్యలో హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా గులాబీ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు నామ విజ్ఞప్తి చేశారు.

# ముసలమడుగు గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వైరా, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి :



ఖమ్మం జిల్లా వైరా మండలం ముసల మడుగు గ్రామంలో స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ చింత నిప్పు రాంబాబు, శ్రీకృష్ణ ఎమర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని శ్రీ కృష్ణ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కళ్యాణపు రమేష్, చింత నిప్పు రాంబాబు పలువురు వైద్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాల ద్వారా ఉచిత వైద్యం అందించటమే తమ లక్ష్యమని అన్నారు. వేసవికాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని కోరారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించడం ఆనందంగా ఉందని అన్నారు. వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందించి హాస్పిటల్ యాజమాన్యం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణపు రమేష్, డాక్టర్ దుర్గా సురేష్, డాక్టర్ కిరణ్, డాక్టర్ అగ్ని విష్ణు, డాక్టర్ కె.కిషోర్ కుమార్ రెడ్డి, డాక్టర్ జి.ప్రేమ్ కుమార్, డాక్టర్ కవిత, డాక్టర్ ముకుంద, స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ చింత నిప్పు రాంబాబు, ఓరుగంటి పరమేశ్వర్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ వెంకట్ బల్మూర్ పర్యటన విజయవంతం చేద్దాం

## - జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్

ఖమ్మం, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:

రేపు అనగా 29 తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మం విచ్చేయుచున్న వెంకట్ బల్మూర్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం కాల్వ ఒడ్డు నుంచి పాత బస్టాండ్, సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్, మీదుగా కన్వెన్షన్ కు చేరుకుంటారన్నారు. అక్కడ ఖమ్మం పార్లమెంట్ శ్రేణులను దిశా నిర్దేశం చేస్తారని వారు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, ఉప ముఖ్యమంత్రి గౌరవ మల్లు భట్టి విక్రమార్క మరియు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొంటారని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లిసంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపుల నిర్వహణ



## సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్

బోనకల్, ఏప్రిల్28, ప్రజాజ్యోతి: మండలం లోని ముస్టికుంట్ల పాత మజీద్ నందు ఆదివారం ఐదు మండలాల ముఖ్య సమావేశ%శీ% జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సెంట్రల్ కమిటీ అధ్యక్షులు శ్రీ మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముస్లిం విద్యార్థులు సమ్మర్ హాలిడేస్ వినియోగించుకొని అరబ్బీ, ఇస్లామ్ ధర్మంలో ప్రాథమిక విషయాలు నేర్చుకొని భక్తి మరియు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సంధర్భంగా సిలబస్ బుక్లెట్ ను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మాజిద్ , కోశాధికారి గౌసుద్దీన్, సభ్యులు కరీం, జానిమియ, బోనకల్ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, మధిర మండల అధ్యక్షులు గాలిబ్, జకీర్,షాజహాన్, చాంద్ పాషా, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తాండ్ర వినోద్‌రావు గెలుపు ఖమ్మం జిల్లాకు మలుపు కావాలి

(మొదటి పేజి తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందనీ ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందారనీ అని అన్నారు.అలాగే 500 సంవత్సరాల హిందువుల చిరకాల కోరిక రామ మందిరాన్ని ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ కే సాధ్యమైందని అన్నారు.ఖమ్మం జిల్లాలో మోదీ ప్రతినిధిగా తాండ్ర వినోద్ రావుని పార్లమెంటు



పంపిస్తే ఖమ్మంను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు.భారత జనతా పార్టీ ప్రపంచ గ్లోబల్ లీడర్ ప్రధాని నరేంద్ర మోడీ పాలన,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గోవిందాపురం(ఏ) గ్రామం బీఆర్ఎస్ పార్టీ నుంచి బొబ్బిళ్ళ నాగేశ్వరరావు, ఎస్.కె యాసిన్, పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సతీమణి వినీల బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరావు, సురేష్ సంగీత మరిది పరశురాం,మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు మంద సరస్వతి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించిన గోవర్ధన్ సన్మానించిన శాంతినగర్ పెద్దలు

కల్లూరు ఏప్రిల్28(ప్రజా జ్యోతి): మేజర్ గ్రామపంచాయతీ శాంతినగర్ కు చెందిన ఖమ్మంపాటి నాగరాజు కుమారు గోవర్ధన్ ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470కి 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్ సాధించారు.విషయం తెలుసుకున్న శాంతినగర్ పెద్దలు శనివారం సాయంత్రం శాంతినగర్ కమ్యూనిటీ హాల్ నందు ర్యాంకు సాధించిన విద్యార్థి గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించి శాంతినగర్ గుర్తింపు తెచ్చిన గోవర్ధన్ అభినందించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కూడా మంచి మార్కులు సాధించి రాష్ట్రా స్థాయి ర్యాంక్ సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని గోవర్ధనకు సూచించారు.శాంతినగర్ యువకులు గోవర్ధన్ ఆదర్శం గా తీసుకొని చదువులో రాణించాలని ఈ సంద ర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ పెద్దలు ఖమ్మంపాటి పులాం



ావు( మాజీ ఎంపీటీసీ), వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,మాజీ వార్డు సభ్యులు వెంగళ పెంటయ్య,పాస్టర్ జీవన్ కుమార్,ఖమ్మంపాటి నాగేశ్వరరావ (పంచాయతీ కార్యదర్శి),కిన్నెర ఆనందరావు, మల్లాది రాము, కంభంపాటి బాబురావు,నడ్డి వెంకటేశ్వర్లు,తేళ్ళూరి భాస్కరరావు, ఖమ్మంపాటి నాగేశ్వరావు,కొరకొప్పు ప్రసాద్, ఖమ్మంపాటి అప్పలస్వామి,కిన్నెర యాకోబు,జొన్నలగడ్డ కుమారి, కెజియా, గోవర్ధన్ తండ్రి నాగరాజు,బాబాయి వెంకటేష్, కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ బస్సు యాత్ర తల్లాడ రోడ్ షోను

# విజయవంతం చేయాలి : నామా,సండ్ర

కల్లూరు ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 29న ఖమ్మం లో,30వ తేదీ తల్లాడ పట్టణంలో జరుగు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్షో నిర్వహిస్తారని, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు, పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు.కల్లూరు మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.

పార్లమెంట్ లో తెలంగాణ వాణి వినిపించాలంటే బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు అనివార్యమని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పార్లమెంట్ లో బిల్లు పాస్ అయ్యే సందర్భో మొట్టమొదట సంతకం చేసింది తానేనని నామ అన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో కేసీఅర్ సారధ్యంలో నే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. గారడి మాటలతో కాంగ్రెస్, బిజెపి లు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని,ప్రజలు విజ్ఞతతో ఓటు ను వినియోగించి సుపరిపాలనకు కేసీఅర్ నాయకత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







## పే బ్యాక్ టు సొసైటీ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో

# డా.బాబు రత్నాకర్‌కి ఘన సన్మానం



ఖమ్మం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి:

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ వైద్యుల సంఘానికి మెడికల్ కళాశాలకి అసిస్టెన్స్ ప్రొఫెసర్ గా మరియు ప్రభుత్వ మాతా శిశు వైద్యశాల సూపరింటెండెంట్ గా సేవలందిస్తూ డా.బుంగా బాబు రత్నాకర్ వారి సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా పే బ్యాక్ టు సొసైటీ మరియు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది . ఈ సందర్భముగా పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , కనకయ్య , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు గుంతేటి విరభద్రం , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ లు మాట్లాడుతూ... పూలె అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా నిరంతరం పేదలకు వైద్యం అందించుతూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారని , అలాగే ఇప్పుడు అధ్యక్షునిగా ఎన్నికైన నేటి నుండి ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల వైద్యం మారుమూల గ్రామాల్లలోని పేదలకు అందేలా కృషి చేయాలని కోరారు .

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ , కందుల విజయ్ , దాసరి శ్రీనివాస్ , కామా ప్రభాకర్ , కళాకారుడు పాగి వెంకన్న , జమ్మి జైపాల్ జి సాయిబాబు , బి మోహన్ రావు , జర్నలిస్ట్ పాగ యోన మిన్ను తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ వ్యతిరేక పోరాటంగా

# మేడేను నిర్వహించండి

### -మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ఖమ్మం ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి.:

కార్పొరేట్ రంగం విస్తరించి కార్మిక హక్కులు రోజు రోజుకు హరిస్తున్న వేళ కార్మిక దినోత్సవ మేడేను కార్పొరేట్ వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవాలని ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు, ఖమ్మంజిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మోడీ పదేళ్ల కాలంలో అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు హరించివేయబడ్డాయని కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించారని ఆయన ఆరోపించారు. మేడే జయప్రదం కోరుతూ సిపిఐ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన -సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ మోడీ పాలనలో శ్రమ దోపిడీ పెరిగిపోయిందన్నారు. కార్మిక హక్కులను కాలరాయడంతో యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. ఉద్యోగ భద్రత కరువైందని ప్రసాద్ -తెలిపారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేయాలన్న కార్మిక సంఘాల డిమాండ్ ను మోడీ ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదన్నారు. కార్పొరేట్కు ఊడిగం చేయడమే మోడీ ప్రభుత్వ -లక్ష్యంగా మారిందని అందు కోసమే మోడీ సర్కార్ పని చేస్తుందని ఆరోపించారు. మరోసారి ఈ దేశంలో బలమైన కార్మికోద్యమ నిర్మాణం జరగాలని అందుకు మేడే నాంది పలకాలన్నారు. వాడవాడలా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. కార్మిక, పేద, మధ్యతరగతి వర్గాలను సమీకరించి ఉత్సవాలను జయప్రదం చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

